కర్నూలు | నంద్యాల వార్త

22 ఏప్రిల్, 2025 మంగళవారం పేజీలు 4

రైతులకు డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించేలా చూడండి - ఎమ్మెల్యే కోట్ల

బేతంచెర్ల, ఏప్రిల్21, ప్రభాతవార్త: పట్టణంలోని అమ్మవారిశాల సమీపంలో ఆగ్రో పరివార్ మార్ట్‌ను ప్రారంభించిన డోన్ ఎమ్మెలే్య కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి రైతులకు, డ్వాక్రా మహిళలకు ఉపయోగపడేలా సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. సోమవారం టీడీపీ మండల యల్ల నాగయ్య, బుగ్గన ప్రభాకర్‌రెడ్డి, ఉన్నం చంద్రశేఖర్‌లతో కలిసి ఆయన మార్ట్‌ను ప్రారంభించారు. నిర్వాహకులు ముందుగా కోలాటం, టపాకాయలతో ఎమ్మెలే్యకు స్వాగతం పలికారు. అనంతరం మార్ట్ మేనేజర్, ఇతర సిబ్బందితో మార్ట్‌లో విక్రయించే ఉత్పత్తులను, వస్తువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు పండించే ధాన్యం, గోధుమలు ఇలాంటి ఉత్పత్తులను కొనుగోలుచేసి ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా తిరిగి వినియోగదారులకు అతి తక్కువ ధరకు విక్రయించడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే డ్వాక్రా మహిళలు నిర్వహించే మహిళా మార్ట్‌లకు హోల్‌సేల్ ధరల్లో కావాల్సిన సరుకులను తక్కువ ధరకే సరఫరా చేస్తామని వివరించారు. చెప్పిన విధంగానే అన్ని వర్గాలకు అవసరమైన నిత్యవసర వస్తువులను సరసమైన ధరలకు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. వారితోపాటు మార్ట్ నిర్వాహకురాలు ఉన్నం రాజేశ్వరి, మనోహర్, నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

రీఓపెన్ దరఖాస్తులపై.. ప్రత్యేక దృష్టి పెట్టండి

- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా

నంద్యాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులలో రీఓపెన్ అయిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టరుతో పాటు ఇంచార్జి కలెక్టరు రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో రీఓపెన్ దరఖాస్తులు 68ఉన్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న 1641 దరఖాస్తులకు త్వరగా పరిష్కారం చూపాలని సూచించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలకు సంబంధించి చాగలమర్రి మండలం తోడేండ్లపల్లెకు చెందిన జగదీశ్వరరెడ్డి తనకు చెందిన ఏడు ఎకరాల35సెంట్ల పొలాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి పాసుపుస్తకం ఇవ్వాలని దరఖాస్తు సమర్పించారన్నారు. నందికొట్కూరు మండల బ్రహ్మణకొట్కూరుకు చెందిన షేక్ ఇంతియాజ్ భాష అభయహస్తం డబ్బులు క్లయిమ్ అవ్వటం లేదని, క్లయిమ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించారన్నారు. నందికొట్కూరు మండలం కొణిదేల గ్రామానికిచెందిన ఫకృద్దీన్ తన 8ఎకరాల పొలంలో 2024లో అకాలవర్షం వల్ల మినుము పంట దెబ్బతిందని, పంట నమోదు ప్రక్రియ చేశానని, పరిహారం చెల్లించాలని కలెక్టరకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 290మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరుకు అర్జీలు సమర్పించారు. ఈసమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్‌లోగా పరిష్కంచాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టరు ఆదేశాలు జారీచేశారు.

మాది రైతు ప్రభుత్వం - రైతు అనుకూలప్రభుత్వం

- రైతులసంక్షేమం కోసం ఏది చేయడానికైనా కూటమి ప్రభుత్వం సిద్ధం : రాష్ట్రమంత్రి బిసి.జనార్దనరెడ్డి

కోవెలకుంట్ల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతుప్రభుత్వమని రైతులకోసం ఏమిచేయడానికైనా సిద్ధమని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖమంత్రి బిసి.జనార్దనరెడ్డి తెలిపారు. సోమవారం బనగానపల్లె నియోజకవర్గంలోని కోవెలకుంట్లలో వ్యవసాయయాంత్రీకరణ పథకం 2024-2025 కార్యక్రమంలో మంత్రి బిసి పాల్గొన్నారు.కోవెలకుంట్ల వ్యవసాయసబ్‌డివిజన్ పరిధిలో సన్న చిన్నకారు రైతులకు రాయితీపై వ్యక్తిగత వ్యవసాయ యంత్రపరికరాలు పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తే అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. రైతుబాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఆలోచనతో వారికి చేదోడు వాదోడుగా ఉండేందుకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. చంద్రబాబు నాయకత్వంలో వ్యవసాయ పంటల ఉత్పాదకత పెంచాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. గత ప్రభుత్వంలో అన్నదాతలకు జరిగిన అన్యాయం మళ్లీ పునరావృతం కాకూడదనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. 2014-2019 మధ్య ప్రత్యేకంగా రాష్ట్రంలో భూసారపరీక్షలు చేస్తే గత ప్రభుత్వంలో ఎక్కడ భూసారపరీక్షలు నిర్వహించకుండ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. రైతుల పంటమార్పిడి అంశాన్ని పట్టించుకోకుండ ఒకే పంటను మూసధోరణిలో వేయడం వల్ల రైతులు నష్టాల పాలవుతున్నారన్నారు. మన పంటభూములను పరిశీలించిన అనంతరం శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తే రైతే. . .రాజు అవుతాడన్నారు. వ్యవసాయాధికారుల సూచనలు ఖచ్చితంగా పాటించాలని రైతులకు మంత్రి విన్నవించారు. ఐదేళ్ల పాలనలో ఏ ఒక్కరోజు రైతులకు వ్యవసాయయాంత్రీకరణ పనిముట్లు ఇచ్చిన దాఖలా ఎక్కడ లేదన్నారు. వీలైనంత తక్కువ ధరకే ఆయా పరికరాలు రైతులకు సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల డిమాండు ఆధారంగా భవిష్యత్తులో మరింత ఎక్కువ మంది రైతులకు అందజేస్తామన్నారు. అవసరమైతే వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో మాట్లాడి నియోజకవర్గంలో రైతుల అవసరాలమేరకు యాంత్రీకరణ పరికరాలు అందించే ప్రయత్నం చేస్తామన్నారు. గతంలో వెనుకబడిన ప్రాంతంగా ఉన్న అనంతపురం జిల్లా హార్టికల్చర్ దాన్వారా నేడు జిఎస్‌డిపిలో ముందు వరుసలోకి వస్తున్న పరిస్థితి వచ్చిందన్నారు. మన ప్రాంతంలో హార్టికల్చర్ ఇప్పుడిప్పుడే ఎక్కువగా వస్తున్నదని మంత్రి తెలిపారు. హార్టికల్చర్ పంటరావడానికి సమయం ఎక్కువ తీసుకుంటుందన్నారు. తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు. భూమి కూడ సారవంతంగా మారుతుందన్నారు. జొన్నలకు గిట్టుబాటు ధర రావడం లేదని స్థానికంగా రైతులు

మాదృష్టికి తెసే్తజిల్లా మంత్రులు, ఎంఎల్‌ఏలు ముఖ్యమంత్రిని కలిసి విన్నవించడంతో నేడు గిట్టుబాటు ధరకే జొన్న కొనుగోలు చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తిగా పక్కదోవ పట్టించిందన్నారు. నేడు కేంద్రం నుంచి పోలవరంనకు నిధులు తీసుకువచ్చి రాయలసీమను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో కూటమిప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దాదాపు రూ.లక్షకోట్ల అంచనా వ్యయంతో పోలవరం,-బనకచర్ల అనుసంధానంనకు చంద్రబాబు ప్రణాళికలు రచిస్తున్నారన్నారు. కేంద్రసాయంతో ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఈ ప్రాంతమంతా అభివృద్ధిమయమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఖచ్చితంగా ప్రతిరైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పంటలో నమోదు కానట్లయితే ప్రకృతివైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. నేడు రైతులు కూలీలకు దొరకక ఇబ్బంది పడుతున్న తరుణంలో డ్రోన్స్‌ను వ్యవసాయరంగంలో వినియోగిస్తున్నారన్నారు. డ్రోన్స్ మా శాఖ పరిధిలోనికి వస్తాయని, స్థానికంగా వ్యవసాయంలో డ్రోన్స్ వినియోగం పెంచేందుకు అవసరమైతే సబ్సిడీ ద్వారా వాటిని ఇచ్చేందుకు అవకాశాలను పరిశీలిస్తామన్నారు. డ్రోన్స్‌ను వ్యవసాయంలో వినియోగించుకోవడం ద్వారా రైతులు అనేక విధాలుగా లబ్దిపొందవచ్చునన్నారు. కేంద్రప్రభుత్వ సహకారంతో రైతులకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి బిసి.జనార్దనరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఏ సుధాకర్, ఎఒ నిరంజన్‌యాదవ్, మార్కెట్‌యార్డు కార్యదర్శి నారాయణస్వామి,మైనార్టీ నాయకులు ఎస్ ఏ గఫూర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం నాగేశ్వర్ రెడ్డి, బివి ప్రసాద్‌రెడ్డి తెలుగుదేశం నాయకులు గువ్వలసుబ్బారెడ్డి, పెనుగొండరాజశేఖర్, కరిమద్దెలమురళి, భీమవరం హుసేనయ్య, పెద్దకొప్పర్ల వెంకటేశ్వరరెడ్డి(సర్పంచ్), వల్లంపాడు సర్పంచ్ జగదీశ్వరరెడ్డి, సొడుదిన్నె సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో ప్రశాంతతను కొనసాగించాలి

- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్

వెల్దుర్తి,ఏప్రిల్21,ప్రభాతవార్త గ్రామంలోని ఇరువర్గాలు గొడవలకు దిగకుండా ప్రశాంతతను కొనసాగించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్,ఐపిఎస్ అన్నారు.వెల్దుర్తి మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఒకటైన బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం పర్యటించారు.ఎంపిపిఎస్ పాఠశాల సమీపంలో గ్రామ ప్రజలతో జిల్లా ఎస్పీ ముఖాముఖి నిర్వహించారు. జిల్లా ఎస్పీ ప్రజలతో మాట్లా డుతూ గ్రామంలోని పరిస్థితులను అడిగితెలుసు కున్నారు. తమకు అన్యాయం జరిగిందని మనం వెళ్లి గొడవలకు దిగితే అన్యాయం చేసినట్లు అవుతుందని ఆలోచించాల న్నారు. చట్టాన్ని ఎవరు ఉల్లంఘించిన చర్యలు తప్పవన్నారు. అందరు బాగా ఉండాలని, కక్షలు, కార్పణ్యాలకు వెళ్లరాద న్నారు. దీంతో జీవితాలు నాశనమై భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలుంటే దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించాలన్నారు.మీకు న్యాయం జరగకపోతే జిల్లా కేంద్రంలో తాను ఉంటానని తన దగ్గరికి వచ్చి మీ సమస్యలు చెప్పవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజోమూర్తి, వెల్దుర్తి సిఐ మధుసూధన్‌రావు,కర్నూలు వన్‌టౌన్ సిఐ రామయ్యనాయుడు,మహిళ పిఎస్ సిఐ విజయలక్ష్మి,స్పెషల్ బ్రాంచ్ ఎస్సై ఖాజావలి, వెల్దుర్తి, క్రిష్ణగిరి ఎస్సైలు అశోక్, మల్లికార్జున, ఇంటెలిజెన్స్, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్స్ సూర్య ప్రకాష్, సుకుమార్,గ్రామపెద్దలు సుబ్బరాయుడు, ఉపసర్పంచ్ రామాంజనేయులు,వార్డుసభ్యులు కోదండపాణి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి సీనియర్లలో.. గుబులు..!

- కొత్తవారి వైపు..బుట్టా చూపు
- సీనియర్లను నమ్మింతే ఇక అంతే..!
- కూటమి నాయకులు వైసిపిలోకి చేరేందుకు సన్నహాలు..?
- చోటా నాయకుడుని దూరం పెడితే పార్టీ గెలుపు తథ్యం అంటున్న నాయకులు

ఇంకా ఎన్నికలకు చాలా ఏళ్ల సమయం ఉంది.అయితే ఇప్పటి నుంచే ప్రతిపక్ష పార్టీ అభ్యర్థుల వేటను మొదలెట్టారు. ఇప్పుడున్న వారిలో చాలా మందిని మార్పు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది..! ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశాలున్నాయని కూడా ఒకవైపు ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలోనే గెలుపు గుర్రాల కోసం ప్రతిపక్ష పార్టీ వేటను మొదలెట్టింది. ఇప్పుడున్న నేతలకు ఆయా నియోజక వర్గాల్లో ఏ మేరకు పట్టుంది..? ఓటర్లు ఏమి కోరుకుంటున్నారు..? అన్న దానిపై నిశితంగా సర్వేలను పార్టీ అభిష్టానం నిర్వహిస్తుంది. సర్వేలో కొద్దిగా తేడా వచ్చినా ఆ నేతల సీటు గల్లంతు కానుందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీనే నమ్ముకుని 2024 ఎన్నికల్లో కష్టపడిన వారికే అధిక ప్రాదాన్యతనిస్తామని వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం ఆ పార్టీలో చర్చనీయాంశమైంది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మాత్రం ఈసారి మాత్రం బుట్టా రేణుక వైపు ఓటర్లు చూపు ఉన్నట్లు తెలుస్తోంది.

ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త:

ఇంతకాలంగా తమ స్థానం సుస్థిరమనుకుంటున్న వారు అధినేత నిర్ణయంతో తమ భవిష్యత్తు ఏరకంగా ఉంటుందన్నది చర్చనీయాంశమైంది. దీంతో ఎమ్మిగనూరు నియోజక వర్గంలో వైసిపి ఇంచార్జీ బుట్టా రేణుక పార్టీ బలోపేతానికి దూకుడు పెంచినా..పార్టీ సీనియర్ నాయకులు, చోటా నాయకుడు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి మాత్రం ముందుకు రావడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. కేవలం ఖద్దర్ చోక్కాలు వేసుకొని మేము నాయకులమని చెప్పుకుంటూ తిరుగుతున్నారే తప్ప వారుల్లో, గ్రామాల్లో సమస్యలపై దృష్టి సారించలేకపోతున్నారని నియోజక వర్గ ప్రజలు వాపోతున్నారు. కొంతమంది కౌన్సిలర్లు, సర్పంచ్‌లు ఇంకా ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది కదా..అప్పుడు జనంలోకి వెళ్లదాములే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వీరి నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకొని కూటమి నాయకులు వార్డులో దూసుకుపోతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

కొత్తవారి వైపు..బుట్టా చూపు..!

ఎమ్మిగనూరు నియోజక వర్గ పరిధిలోని వైసిపి పార్టీని బలోపేతం చేసేందుకు వైసిపి ఇంచార్జీ బుట్టా రేణుక ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో ఆమె సునాయసంగా గెలవాల్సి ఉన్నా వైసిపి సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, చోటా నాయకులు వ్యవహరంతో ఓటమిని చవి చూడాల్సి వచ్చిందని బుట్టా రేణుక లోలోపల ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. వెన్నంటే ఉంటూ కొందరు చోటా నాయకులు వెన్నుపోటు పోడుస్తున్నారన్న విషయం గ్రహించిన బుట్టా రేణుక స్థానిక క్యాడర్లో సంమూల మార్పులు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్టు సమాచారం. పార్టీ కోసం కష్టపడే వారికే చోటు కల్పించి, కల్లిబొల్లి మాటలు...

● వివరాలు 2లో

పిజిఆర్ఎస్ అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి

: సీఎమ్ఓ నుండి వచ్చిన అర్జీలను జాప్యం చేయకూడదు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదికో (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) లో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అదే విధంగా రీఓపెన్ అయిన అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం లాగిన్ లో 14 రోజుల నుండి 2 అర్జీలు, 15 రోజుల నుండి 1 అర్జీ, సిడిపిఒ, కర్నూలు వద్ద 11 రోజుల నుండి 2 అర్జీలు, తహసిల్దార్, కర్నూలు అర్బన్ వద్ద 14 రోజుల నుండి 1 అర్జీ ఉన్నా, వాటిని ఇంతవరకు ఓపెన్ చేయలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు... లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ నిర్లక్ష్యం

వహించడం తగదని కలెక్టర్ పేర్కొన్నారు.. అదే విధంగా రీ ఓపెన్ అయిన వాటిలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వారి వద్ద ఎక్కువ పెండింగ్ లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు.. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 23, కర్నూలు ఆర్డీఓ వద్ద 20, పత్తికొండ ఆర్డీఓ వద్ద 11, సర్వే ఏడి వద్ద 5, డిఆర్డిఏ పిడి, మెప్మా పిడి ల వద్ద 2, దేవాదాయశాఖ, విద్యా శాఖ , అటవీశాఖ, డిపిఓ, డ్వామా, హౌసింగ్ ల వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... ఈ అంశం పై ఒక సమీక్ష ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హత్యకు గురైన ఫీల్డ్‌అసిస్టెంట్ కుటుంబానికి.. వైసిపి చేయూత

- జగన్ సాయం రూ.5లక్షల చెక్కును అందించిన వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి.మోహన్‌రెడ్డి, ఎంఎల్‌ఏ విరుపాక్షి

ఆలూరు రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త వైకాపా నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించబోమని వైకాపా జిల్లా అధ్యక్షులు ఎస్‌వి.మోహన్‌రెడ్డి, ఎంఎల్‌ఏ విరూపాక్షిలు కూటమి నాయకులను హెచ్చరించారు. సోమవారం ఆలూరు మండలంలోని అరికెర గ్రామఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న రెండునెలల క్రితం హత్యకు గురికావడంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అందించిన రూ.5లక్షల చెక్కును సోమవారం కుటుంబీకులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కూటమినాయకులు ఫీల్డ్‌అసిస్టెంట్ ఉద్యోగానికి రాజీనామా చేయాలని ఒత్తిడి చేసి హత్య చేశారన్నారు. కుటుంబాన్ని ఆదుకునేందుకు వైకాపా అధినేత వైఎస్.జగన్

మోహన్‌రెడ్డి ముందుకొచ్చారన్నారు. ఎంపి బస్తిపాటి నాగరాజు హత్యకు గురైన ఫీల్డ్‌అసిస్టెంట్ భార్యకు అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. కూటమినేతలు వైకాపా నాయకులు, కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ అక్రమకేసులు బనాయిస్తూ హత్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎంఎల్‌ఏ శ్రీదేవి, వైకాపా జిల్లా మహిళా అధ్యక్షరాలు కురవశశికళకృష్ణమోహన్, నాయకులు తెర్నేకల్ సురేంద్రరెడ్డి, ఆస్పరి, దేవనకొండ జెడ్‌పిటిసి సభ్యులు దొరబాబు, రామకృష్ణ, వైకాపా మండల కన్వీనర్లు మారయ్య, షఫీఉల్లా, మల్లికార్జున, నాయకులు మల్లికార్జునరెడ్డి, చిన్నఈరన్న, రామాంజనేయులు, భాస్కర్, నాగప్ప, అరికెరవెంకటేశ్వరుల్లు, వీరేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరులోగా పాణ్యం సిమెంట్స్‌ను ప్రారంభించండి

లేదంటే 1వ తేది మేం స్వాధీనం చేసుకుంటాం

- యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన డోన్ ఎమ్మెలే్య కోట్ల

బేతంచెర్ల, ఏప్రిల్21, ప్రభాతవార్త: పాణ్యం సిమెంట్ ఫాక్టరీ కార్యకలాపాలను ఈ నెలాఖరులోగా ప్రారంభించాలని లేదంటే మే 1వ తేదిన కార్మిక దినోత్సవం రోజు తాము స్వాధీనం చేసుకుంటామని అలాగే కార్మికులకు ఉన్న పాత బకాయిలు వెంటనే చెల్లించాలని ఫ్యాక్టరీ సీఈవో శ్రీనివాసరెడ్డితో ఫోన్‌లో మాట్లాడుతూ డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బేతంచెర్లలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెలే్య కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి దృష్టికి పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు సమస్యలను దృష్టికి తీసుకుని రావడంతో ఆయన సీఈవోతో ఫోన్‌లో మాట్లాడడం జరిగింది. గత ఐదు నెలలుగా మీరు చెబుతున్నా సాకులన్ని వింటున్నామని కేవలం శాశ్వత ఉద్యోగులకు కొంత మంది కార్మికులకు మాత్రమే వేతనాలు చెల్లిస్తూ ఫాక్టరీ కార్యకలాపాలను ప్రారంభించకపోవడం ఏమిటని ఆయన అన్నారు. ఇక ఎన్ని రోజులు సాకులు చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గతంలో కార్మికులకు బకాయి ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని హెచ్చరించారు. ఈ నెలాఖరులోగా ఫ్యాక్టరీ కార్యకలాపాలను ప్రారంభించకపోతే కార్మిక దినమైన మే 1వ తేదిన ఫాక్టరీని స్వాధీనం చేసుకుని కార్మికులకు రావాల్సిన బకాయిల కోసం ఫాక్టరీని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. త్వరితగతిన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని హెచ్చరించారు. ఆయనతోపాటు టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, వర్ధన్‌రెడ్డి, ఎరుకలి చెరువు శివ, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, కార్మికులు రామసుబ్బయ్య, ఫ్యాక్టరీ పీవో రఘురామిరెడ్డి, కార్మికులు ఉన్నారు.

చట్టం అందరికి ఒకేలా పనిచేయాలి : కాటసాని

కల్లూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త: చట్టం అందరికి ఒకేలా పనిచేయాలని కానీ దళారికి ఒక చట్టం, సామాన్యులు ఒక చట్టం కాదు అని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమంలో ఓర్వకల్లు మండలం పాలకొలను గ్రామంలో శేషమ్మ సన్నాఫ్ చిన్న వెంకటరమణ నుంచి వారసత్వంగా వచ్చిన 0.50 ఎకరాల భూమిని డిఆర్‌డిఓ వారు తీసుకున్నారని శేషమ్మ పరిహారం కోసం హైకోర్టు వారికి 25654/2022 ద్వారా రిట్ వేసింది కానీ డబ్ల్యుపి 40116/2018లో శేషమ్మ సంతకం చేయలేదు. కేవలం 25654/2022లో మాత్రమే నోటీసులు పొందింది. కానీ దళారి రిట్ డబ్ల్యుపి

40116/2018 శేషమ్మ సంతకం లేకుండా నోటీసులు ఇవ్వకుండా శేషమ్మ సంతకాలు పోర్జరీ చేశారు. అయితే దళారీ మాత్రం ఏ నోటీసులు లేకుండా సంతకాలు ప్రభుత్వానికి పంపారు. ఎప్పుడో చనిపోయిన వారి సంతకాలు చేసి మరి రిట్ వేసి నోటీసులు, ఫీల్డ్ ఎక్వయిరీ ఏది లేకుండా ప్రభుత్వానికి జీవో కొరకు పంపారని కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టం అందరికి ఒకేలా పనిచేయాలని కానీ దళారికి ఒక చట్టం, సామాన్యులకు ఒక చట్టం పనిచేస్తుంది. దళారీకి నోటీసు లేదు, ఏ ఎంక్వరీ లేదు. కానీ శేషమ్మ బ్రతికి ఉన్నా అర్హులైన రైతులకు అన్ని అడ్డంకులు పోర్జరీ చేసి ఫైలు ముందుకు నడిపినవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరును కోరారు. ఈకార్యక్రమంలో కరూ్నలు జిల్లా వైసీపీ యాక్టివిటి సెక్రెటరీ పాలకొలను రమేష్, వైసీపీ నాయకులు పాల్గొనా్నరు.

యాగంటి శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా పల్లకి మహోత్సవం

బనగానపల్లె, ఏప్రిల్21, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,

కళాశాలలో ఘనంగా స్టూడెంట్ పేరెంట్స్ సక్సెస్ మీట్ ..

: ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం

ఎమ్మిగనూరు. ఏప్రిల్21ప్రభాత వార్త:

పట్టణంలోని దీక్ష జూనియర్ కళాశాలలో కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి , సిఓఓ సుజనా రెడ్డి ఆధ్వర్యంలో ఖిస్టూడెంట్ పేరెంట్స్ సక్సెస్ మీట్ఖి ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి సిఓఓ సుజనా రెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి టౌన్ టాపర్లుగా మరియు కళాశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు అతి తక్కువ ఫీజుతో ఇంటర్మీడియట్ విద్యతో పాటు జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ లాంటి వాటికి కూడా ప్రత్యేక శిక్షనిస్తూ తల్లిదండ్రుల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నరాని విద్యార్థుల తల్లిదండ్రులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులకు తమ తల్లిదండ్రుల సమక్షంలో ట్రోఫిలు మరియు మెడల్స్ కళాశాల సీఈఓ మరియు సిఓఓ ప్రధానం చేశారు. జూనియర్ సీఈసి గ్రూప్ నుండి విద్యార్థిని ఎస్. తహజిబ్ ఆరా 465 మార్కులు సాధించి టౌన్ టాపర్ గా నిలిచింది. జూనియర్ ఎంపీసీ గ్రూపులో పి.మేఘన 464 మార్కులు సాధించి ఎంపీసీ గ్రూపులో కళాశాల టాపర్గా నిలిచింది.జూనియర్ బైపిసి గ్రూపులో జి. సిరి 433 మార్కులు సాధించి బైపిసి గ్రూపులో కళాశాల టాపర్గా నిలిచింది. అలాగే సీనియర్ ఎంపీసీ గ్రూపులో ఎం.జీవిత 981 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచింది. సీనియర్ బైపీసీ గ్రూపులో బి. హర్షిని 968 మార్కులు సాదించి కళాశాల టాపర్గా నిలిచింది. సీనియర్ సిఈసి గ్రూపులో హెచ్ తహసిన్ ఖాతున్ 964 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచింది, సీనియర్ ఎంపీసీ విద్యార్థిని ధన్యశ్రీ ఖిది బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ఇయర్ ఖిగా కళాశాల యాజమాన్యం ఎంపిక చేసింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీలకు కళాశాల యాజమాన్యం ట్రోఫీలు ప్రధానం చేశారు. అలాగే జూనియర్ ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు 400 పైగా మార్కులు సాధించిన 60 మంది విద్యార్థిని,విద్యార్థులకు అలాగే సీనియర్ ఇంటర్మీడియట్ నుండి 900 మార్కులు సాధించిన 30 మంది విద్యార్థిని, విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. అంతేగాక ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం శాలువలతో సన్మానించారు. జూనియర్ బైపిసి విద్యార్థి పేరెంటు హుస్సేన్ మాట్లాడుతూ దీక్షా జూనియర్ కళాశాల క్రమశిక్షణకు మారుపేరని,అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా ఇతర కార్పొరేట్ కళాశాలకు పోటీపడే విధంగా కృషి చేస్తూ విద్య వ్యాపారం కాదని, సామాజిక సేవ అని గుర్తించి ఎందరో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో కళాశాల యాజమాన్యం కృషి అమోఘం అని హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ బైపిసి విద్యార్థిని భూమిక మాట్లాడుతూ దీక్ష కళాశాల అంటే నమ్మకమైన విద్యని, క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించి, ఉత్తమ మార్కులు సాధించడానికి మీరిచ్చిన ప్రోత్సాహం మరువలేమని తెలిపింది. అలాగే మరో బైపిసి విద్యార్థిని శ్రీదేవి మాట్లాడుతూ దీక్ష కళాశాల అధ్యాపకులందించిన ప్రోత్సాహంతో అత్యధిక మార్కులు సాధించి మా తల్లిదండ్రులు నమ్మకాన్ని నిలబెట్టేట్లు కృషి చేసిన కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం మరియు నాన్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మా మూడేళ్ల గౌరవవేతనం ఇప్పించండి

–ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన ఎంపీటీసీలు

గోనెగండ్ల,ఏప్రిల్,21,ప్రభాతవార్త

గత మూడేళ్లుగా మాకు ప్రభుత్వం ఇవ్వాల్సిన గౌరవ వేతనం ఇవ్వడం లేదు ఇప్పటికై మాకు ఇప్పించండని ఎంపీడీవో మణి మంజరిని గోనెగండ్ల ఎంపీటీసీలు మద్దయ్య, రజియాసుల్తానా, ముదీరమ్మ బీరమ్మ,సుధాకర్,రావూప్,పుష్పా,వెంకటరామిరెడ్డి కోరారు.సోమవారం ఎంపీడీవో కార్యాలయం వారు ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికి మేము ఎంపీటీసీలుగా ఎన్నికైఏ నాలుగేళ్లు పూర్తి అవుతుందని మాకు కేవలం ఒక్కఏడాది గౌవర వేతనం మాత్రమే విడుదల అయిందని.మిగతా మూడేళ్ల వేతనం అందలేదని తెలిపారు.ఇప్పటికై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.లేని పక్షంలో ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.

రాబోయే జాతరను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

తుగ్గలి,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:

త్వరలో లక్ష్మితాండాలో జరగబోయే జాతరను అందరు కలిసి మెలిసి భక్తి శ్రద్ధలతో ఎలాంటి సంఘటనలకు ఆస్కారం ఇవ్వకుండా జరుపుకోవాలని జొన్నగిరి ఎస్సై ఎన్.సి.మల్లికార్జున అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాల మేరకు ఎస్సై తుగ్గలి మండల పరిధిలోని లక్ష్మితాండ గ్రామాన్ని సందర్శించి ప్రజలతో సమావేశం నిర్వహించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాలలో సిసి కెమరాలు ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాల పైన, మహిళలపై జరిగే నేరాలపైనా, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జగన్,మదన్,జనార్ధన్ పాల్గొన్నారు.

స్టూడెంట్ ట్రాన్సిమిషన్ అండ్ హోలిస్టిక్ కార్డ్స్ ప్రక్రియ పూర్తి

గోనెగండ్ల,ఏప్రిల్,21,ప్రభాతవార్త : స్టూడెంట్ ట్రాన్సి మిషన్ అండ్ హోలిస్టిక్ కార్డ్స్ ప్రక్రియను సోమవారం పూర్తి చేసినట్లు ఎంఈవో రామాంజినేయులు,నీలకంఠ తెలిపారు.మండల కేంద్రమైన గోనెగండ్లలో పలు వీదులలో తీరిగారు.5వ తరగతి పూర్తి అయిన విద్యార్థులకు ఆరవ తరగతిలో చేర్పించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుతున్న చిన్నారులను ఆయా ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు.అలాగే ప్రతి గ్రామంలో ఆయా గ్రామ ఉపాధ్యాయులు ఈ విధానంను అమలు చేయాలని ఎంఈవోలు కోరారు.

వాహనదారులు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలి

కొత్తపల్లె, ఏప్రిల్ 21, ప్రభాతవార్తః వాహన దారులు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని ఎస్ఐ జయశేఖర్ సూచించారు. సోమవారం సాయంత్రం కొత్తపల్లె గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపేవారు హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఆటోలు, కార్లు, ఇతర భారీ వాహనాలు నడిపే వాహన చోదకులు లైసెన్స్‌తో పాటు అన్నిరకాల ధృవపత్రాలు తమవద్ద ఉంచుకొని వాహనాలు నడపాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమాన విధించామన్నారు.

భూ సర్వేల వల్ల భూ సమస్యలు పెరుగుతున్నాయి

గోనెగండ్ల,ఏప్రిల్,21,ప్రభాతవార్త

ప్రభుత్వ చేపడుతున్న భూ సర్వేల వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సర్వేల కారణంగా సమస్యలు తీరేది పోయి పెరుగుతున్నాయని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పంపన్నగౌడ్ సీపీఐ సీనియర్ నాయకుడు మద్దిలేటి నాయుడు,బేతాళ పెద్ద భాషా అన్నారు.సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆరగంట పాటు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది డిసెంబరు నుంచి గోనెగండ్లలో భూ సర్వేల ను రెవెన్యూ అధికారులు చేస్తున్నారని వారన్నారు.ఈ సర్వేలలో ఒక రైతుకు భూమి ఎక్కువ మరో రైతుకు భూమి తక్కువ వస్తుందని ఇలా ప్రతి రైతుకు 10 నుంచి 50సెంట్ల వరకు ఇలా తక్కువ రావడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం ఆన్‌లైన్ అడగంల్,ప్రకారం భూమిని సరిచేయాలని కోరారు.అనంతరం డిప్యూటీ తహశీల్దార్ విష్ణుకుమార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాజశేఖర్ ఆచారి,గొల్ల నాగన్న,కటికే ఖాజాబంద,రైతులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవర్ణ బిల్లు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

: వక్ఫ్‌బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ భారీ ర్యాలీ

ఆత్మకూరు,ఏప్రిల్21,ప్రభాతవార్త:

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని వక్ఫ్ పరిరక్షణ ఆత్మకూరు జేఏసి నాయకులు తెలియజేశారు. సోమవారం కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా పట్టణంలోని పెద్దమసీదు నుంచి నంద్యాల టర్నింగ్, గౌడ్ సెంటర్, బస్టాండ్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి డిప్యూటి తహశీల్దార్ మనోహర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ముందుగా సెంటర్‌లో జరిగిన సభలో పెద్దలు మాట్లాడుతూ ఈ చట్టం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 25, 26 ఉల్లంఘన చేస్తుందని మైనార్టీల హక్కులను కాల రాస్తుందని తెలిపారు. హిందు ఆలయాలు క్రైస్తవ చర్చిలను కాపాడలేని బిజెపి నాయకులు మైనార్టీల ఆస్తులపై పడటం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్‌లో ఒక మైనార్టీ మంత్రి లేని ఎన్డీఏ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం చేస్తుందంటే హాస్యస్పదమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఈ నల్ల చట్టానికి అనుకూలంగా ఓటు వేయడం చరిత్ర ఈయని క్షేమించదన్నారు. ఈ నల్ల చట్టాన్ని వెనక్కు తీసుకునే వరకు పోరాటం ఆగదని దశలవారిగా పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ నూర్ మహ్మద్, మౌలాన రహంతుల్లా, మౌలాన జబీవుల్లా, మోమిన్ అహ్మద్ హుసేన్, ముఫ్తి అల్తాఫ్ హుసేన్, జయవుల్లా, మౌలాన గౌస్, మౌలాన మూర్తుజా, మౌలన అబ్దుల్ సలాం, మౌలాన మోమిన్ ముస్తాఫ, వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు అంజాద్, సయ్యద్‌మీర్, వరలా మాలిక్, షంషూర్, రఫిక్, మాబాష, కలిముల్లా, మహెబుబ్, తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రూ.10వేలు జరిమానా

రుద్రవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

రుద్రవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముత్తలూరు గ్రామానికిచెందిన మిద్దెసన్నోడు అనే వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడగా జడ్జి రూ.10వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ వరప్రసాద్ సోమవారం తెలిపారు. ముద్దాయిని ఆళ్లగడ్డ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుచగా జడ్జి రూ.10వేలు జరిమానా విధించారు.

అట్టహాసంగా ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభం

పెద్దకడుబూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త

మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఈస్టర్ పండుగను పురస్కరించుకుని రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు,ఆర్‌సిఎం చర్చి ఫాదర్ సంజీవరావు,టిడిపి రాష్ట్ర నాయకులు బొగ్గుల కోడిగుడ్ల ఏసేపు,గుమ్మల రాజేష్,బొగ్గుల పరమేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఈస్టర్ పండుగ సందర్భంగా రైతు సోదరులు ఎద్దుల పోటీలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎలాంటి గొడవలకు తావులేకుండ పోటీలు నిర్వహించాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి కింద రూ.30వేలు,రెండో బహుమతి కింద రూ.15వేలు అందచేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు జోసెఫ్,ప్రతాప్,రోగెన్న,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల జెడ్పీపాఠశాలలో విద్యార్థులకు పీఈటి ఉచితంగా పాయసం

– పీఈటి కృష్ణను అభినందించిన మండల విద్యాశాఖాధికారి –2

పగిడ్యాల, ఏప్రిల్ 21,ప్రభాతవార్త

పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వ్యాయామ ఉపాధ్యాయుడు టి.కృష్ణ పాయసం తయారు చేయించి మండల విద్యాశాఖాధికారి యర్రం మురళీమోహన్‌రెడ్డి చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేయించారు. మధ్యాహ్నం భోజన సమయంలో విద్యార్థులకు పాయసం మధ్యాహ్నం భోజన నిర్వాహకులచేత తయారు చేయించి విద్యార్థినీ విద్యార్థులందరికీ అందజేయడం అభినందనీయమనీ వ్యాయామ ఉపాధ్యాయుడు టి.కృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. మధుసూధనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ విజేత ఆత్మకూర్

కొత్తపల్లె, ఏప్రిల్ 21, ప్రభాతవార్తః జిల్లాస్థాయి క్రికెట్ మొదటి విజేతగా ఆత్మకూరు ఎషియన్ జట్టు విజయం సాధించినట్లు క్రీడా నిర్వాహకులు రాజేష్, జనసేన మండల నాయకులు ప్రవీణ్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని శివపురం గ్రామంలో ఈస్టర్ పండుగను పురస్కరించుకొని ఎస్సీ కాలనీ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్‌పోటీలు ఈనెల 12న నిర్వహించడం జరిగింది. అయితే జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ఫైనల్ మ్యాచ్ ఆత్మకూరు ఏసియన్, శివపురం ఎస్సీ కాలనీ జట్ల మధ్య జరిగింది. ఫైనల్ మ్యాచ్‌లో శివపురం ఎస్సీకాలనీ జట్లపై ఆత్మకూరు ఏసియన్ జట్టు విజయం సాధించి మొదటి బహుమతి రూ.30 వేలు కైసం చేసుకుంది. రెండవ బహుమతి శివపురం ఎస్సీ కాలనీ టీమ్ రూ.20 వేలు పొందారు. గెలిచిన క్రీడాకారులకు సంఘ పెద్దలు విజయ్‌కుమార్, ఏసన్న, పుల్లన్న, పక్కీరయ్యలు బహుమతులు ఇవ్వడం జరిగింది. బహుమతుల కార్యక్రమంలో క్రీడాకారులు సురేష్, ప్రేమ్, ఆశోక్, సాయి, యువకులు పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడులు అరికట్టాలి..

– సంరక్షణ చట్టాన్ని అమలు చేయాలి

– బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాములు, ఉపాధ్యక్షులు వెంకటేశులు డిమాండ్

ఆదోనిలీగల్, ఏప్రిల్21, ప్రభాతవార్త;

న్యాయవాదులపై దాడులను అరికట్టాలని, సంరక్షణ చట్టాన్ని అమలు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాములు, ఉపాధ్యక్షులు వెంకటేశులు, జనరల్ సెక్రటరీ ఎల్.కె.జీవన్ సింగ్ అన్నారు. ఇటీవల మహారాష్ట్రలో మహిళళ న్యాయవాదిపై దాడి చేసిన వారిని, ఆ గ్రామ సర్పంచ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మహిళా న్యాయాదిపై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం వారు ఆదోని సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ సభ్యులు అయిన సదానందరెడ్డిని, బెంగళూరులోని ఆయన కార్యాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడులు చేసి గాయపరచడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నరు. న్యాయవాదులకు సంరక్షణ చట్టాన్ని అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రాజారత్నం, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సమగ్ర ప్రగతి పత్రాలు పంపిణీ

ఆదోనిలీగల్, ఏప్రిల్21, ప్రభాతవార్త; స్థానిక నెహ్రూ స్మారక పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు సమగ్ర ప్రగతి పత్రాలను సోమవారం హెచ్ఎం హలీంసిద్ధికీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు, పాఠ్య మరియు సహ పాఠ్య అంశాల్లో వారు సాధించిన ప్రగతిని ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వీటిని విద్యార్థులకు ఇచ్చి తల్లిదండ్రుల సంతకాలతో తిరిగి తీసుకురావాలని చెప్పడం జరిగిందన్నారు. అలగే ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన కార్యక్రమాలను అమలు చేస్తూ ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఉరుకుందు, పాఠశాల సిబ్బంది సుధాకర్, అనిల్, ప్రసాద్, కోటి, లోక్య, విజయ్, ఉపాధ్యాయునీలు రాధ తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి రూ.25వేలు విరాళం

బనగానపల్లె, ఏప్రిల్21, ప్రభాతవార్త:

మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి నందవరం గ్రామ వాస్తవ్యులు కీ.శే.పెద్ద భాస్కరయ్య గారి పెద్ద వెంకటపతి వారి భార్య కీ.శే.శేషమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు పెద్ద భాస్కరయ్య గారి పెద్ద మహాదేవుడు వారి ధర్మపత్ని వెంకటమ్మ కీ.శే.పోకం చిన్న వెంకట వారి సతీమణి కీ.శే.పోకం పెద్ద మూగెమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25,116లు విరాళంగా ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులు, వేదపండితులకు అందజేశారు. దాతలచే ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహింపజేశారు. అనంతరం దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన వ్యవసాయాధికారిణి

రుద్రవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని ఆలమూరు, నరసాపురం, చి త్రేనిపల్లె, ముకుందాపురం గ్రామాల్లో ఆదివారం కురిసిన వర్షానికి వరికోత అనంతరం కల్లంలో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోవడంతో సమాచారం అందుకున్న రుద్రవరం మండల వ్యవసాయాధికారిణి సుమతి సోమవారం సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల తడిసిన వరికుప్పలను సందర్శించామన్నారు. పై అధికారులకు నివేదికలు పంపించి వారి సూచన మేరకు తగిన కార్యాచరణను తెలియజేస్తామని సుమతి తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

బనగానపల్లె, ఏప్రిల్21, ప్రభాతవార్త: 2025-2026 విద్యా సంవత్సరానికిగాను మోడల్ స్కూల్ నందు 6వ తరగతి ప్రవేశ పరీక్ష సోమవారం ముగిసింది. పట్టణంలోని రవ్వలకొండ ఏపీ మోడల్ స్కూల్ నందు 6వ తరగతికి ప్రవేశ పరీక్షను నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 120 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 115 మంది విద్యార్థులు హాజరైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్ రామలక్ష్మి తెలిపారు. ఈ పరీక్షలు రాసిన విద్యార్థులకు విద్యాశాఖ మెరిట్ లిస్ట్ విడుదల చేస్తుందని తద్వారా విద్యార్థులకు రిజర్వేషన్లకు అనుగుణంగా ప్రవేశాలు కల్పించబడుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని తొలగించాలి

కొత్తపల్లె, ఏప్రిల్ 21, ప్రభాతవార్తః కొత్తపల్లె మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో శివాలయం వెళ్లె దారిలో రోడ్డుపై నిలిచిన వర్షపునీటిని తొలగించాలని ఓసి కాలనీవాసులు కె శివారెడ్డి, ఆరుణ, సుబ్బలక్ష్మి, నాగశేషారెడ్డి, సుమలత, మోహన్‌రెడ్డి, రమణారెడ్డిలు కోరారు. సోమవారం ఎస్సీ కాలనీ నుండి శివాలయం వెళ్లె దారిపై నిలిచిన నీటి వద్ద వారు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అధికారులు ఇష్టానుసారంగా సీసీ రోడ్డు నిర్మించడం జరిగింది. ఇదివరకే వున్న పాత సీసీ రోడ్డు గుంత ఉండడంతో నీరు నిలిచి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఈనీటిని రోడ్డుపై నుండి తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోతే దోమలవ్యాప్తి అధికమై ప్రజలు రోగాలబారీ పడే అవకాశం ఉందన్నారు. ఈసమస్యపై గ్రామ పంచాయితీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని బాధను వెల్లబుచ్చారు. వీరితో పాటు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎం రమణారెడ్డి, శివారెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, పుల్లమ్మ, బాలకృష్ణలు ఉన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

–వస్తువులను కొనేటప్పుడు నాణ్యతను పరిశీలించాలి

– హెచ్ఎం హలీంసిద్ధికీ, మెంటర్ సుధాకర్‌బాబు

ఆదోనిలీగల్, ఏప్రిల్21, ప్రభాతవార్త; స్థానిక నెహ్రూ స్మారక పురపాలక ఉన్నత పాఠశాలలో భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రూప పోటీ పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు హెచ్ఎం హలీంసిద్ధికీ చేతులమీదుగా నగదు బహుమతులను అందజేసినట్లు మెంటర్ సుధాకర్‌బాబు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి బహుమతి రూ.1000 మహేశ్వరికి, రెండో బహుమతి రూ.750 వైష్ణవికి, మూడో బహుమతి రూ.500 అరుణకు, కన్సోలేషన్ బహుమతి రూ.250 విద్యార్థిని ఈశ్వరికి అందించడం జరిగిందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆయా వస్తువులను కొనేటప్పుడు వాటి నాణ్యతను పరీక్షించి బీఐఎస్, ఐఎస్ఐ ద్వారా నిర్ధారించబడిన నాణ్యమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

నేడు ఎంఎల్ఏ చిన్నవంగలికి రాక

చాగలమర్రి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

మండలంలోని చిన్నవంగలి గ్రామానికి మంగళవారం ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ వస్తున్నట్లు టిడిపి రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్.అన్సర్‌బాష సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అకాలవర్షానికి జరిగిన పంటనష్టంనకు సంబంధించి స్వయంగా పరిశీలించి అధికారులతో అంచనావేయించి ఎంఎల్ఏ రైతులను ఆదుకుంటారన్నారు.

శక్తి టీమ్‌పై విద్యార్థులకు అవగాహన

వెలుగోడు, ఏప్రిల్ 21, ప్రభాతవార్తః జిల్లా ఎస్పీ అదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పీ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మహిళలు మరియు చైల్డ్ సేఫ్టి కొరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శక్తి టీమ్ గురించి వెలుగోడు పట్టణ డి పాల్ పాఠశాల విద్యార్థులకు హెడ్ కానిస్టేబుల్ నూర్ అహ్మద్ మరియు జిఎంఎస్ కె రమాదేవి అవగాహన కల్పించారు. శక్తిటీమ్ యాప్‌ను టచ్ ఫోన్లో డౌన్ లోడ్ చేసుకునే విధానం వివరించడంతో పాటు రాచిపోనున్న వారికి యాప్ డౌన్‌లోడ్ చేయించారు. అదేవిధంగా అత్యవసర సమయాల్లో ఉపయోగపడే డయల్ 100, 112, 1930, 1098 లతో పాటు ట్రాఫిక్ విధి విధానాలను వివరించారు. విద్యార్థుల కుటుంబ సభ్యులు మోటార్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెంట్ ధరించేలా వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

పండ్లతోటలపై రైతులకు అవ

కరోనా సందర్భంగా రద్దుచేసిన ప్యాసింజర్ రెళ్లను తక్షణమే పునరుద్ధరించాలి

నంద్యాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త
జిల్లాలో కరోనా సందర్భంగా రద్దుచేసిన ప్యాసింజర్ రైళ్లను తక్షణమే పునరుద్ధరించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర జిల్లా ప్రతినిధి బృందం సోమవారం నంద్యాల ఎంపి డా.బైరెడ్డిశబరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు, జిల్లా సహాయకార్యదర్శి ఎస్.బాబాఫకృద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, జి.నాగరాముడు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ నిరంతరం కరువుకాట కాలతో అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాలో పూర్వ ఆంధ్రప్రదేశ్ రాజధాని కర్నూలు నుంచి నేటి

రాజధాని విజయవాడ కోస్తా ప్రాంతాలకు సౌకర్యంగా ఉండే విధంగా నడుస్తున్న రైళ్లను కరోనా సందర్భగా రద్దుచేయడం ద్వారా నాలుగు సంవత్సరాలు గడిచినా తిరిగి పునరుద్ధరించకపోవ్రడంతో ప్రతి నిత్యం విధులు నిర్వహించే ఉద్యోగులు, చిరువ్యాపారులు, వ్యాపారస్తులు, చదువుకునే విద్యార్థులు, చిరు ఉద్యోగాలు చేసుకునే యువకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్డు సౌకర్యం సరిగా లేనందున ప్రజల సౌకర్యం కోసం రైలు సౌకర్యం కల్పించాని కోరారు. హుబ్లీ - విజయవాడ 17329, విజయవాడ -హుబ్లీ 17330, బెంగళూరు కంటోన్మెంట్ విజయవాడ 56504, విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్ 56503 ప్యాసింజరు రైళ్లను పాతసమయానికే నడపాలన్నారు. నంద్యాల నుంచి వయా డోన్ మీదుగా ప్రస్తుతం కర్నూలు వరకు నడుస్తున్న రైలు నెంబరు 77210ని అనంతపురం వరకు పొడిగించాలన్నారు. పూర్వరాజధాని కర్నూలు నుంచి మచిలీపట్నం రైలు 07068, మచిలీపట్నం నుంచి కర్నూలు 07067 ఎక్స్‌ప్రెస్ రైలు పునరుద్ధరించాన్నారు. ప్రస్తుతం నడుస్తున్న మహబుబ్‌నగర్-విశాఖపట్నం 12862, విశాఖపట్నం-మహబుబ్‌నగర్ 12861 ఎక్స్‌ప్రెస్ రైలు డోన్ వరకు పొడిగించాలన్నారు. హుబ్లీ నరసాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు 17226, నర్సాపురం-హుబ్లీ ఎక్స్‌ప్రెస్ రైలు 17224ను పారిశ్రామిక పట్టణం డోన్‌లో హాల్ట్ ఏర్పాటుచేయాలన్నారు. డోన్ రైల్వేజంక్షన్‌లో అని ప్లాట్‌ఫారంలను కలుపుతూ వృద్ధులు, దివ్యాంగులకు ప్రయాణసౌకర్యం కోసం లిఫ్ట్‌ను రూపేన్ ఏర్పాటుచేయాలన్నారు. ప్రయాణంలో వృద్ధులకు, జర్నలిస్టులకు ఇచ్చే రాయితీలనను పునరుద్ధరించాలని నాయకులు డిమాండు చేశారు.

డిఎం విద్యార్థి డా.మహేష్ పునుగుపాటి విశ్వవిద్యాలయం మొదటిస్థానంలో నిలిచారు.

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్తః డా.మహేష్ పునుగుపాటి చివరి సంవత్సరం డిఎం విద్యార్థి ఈసంవత్సరం విశ్వవిద్యాలయం మొదటి స్థానంలో నిలిచారు. కళాశాలల వారిగా అత్యధిక మార్కులు సాధించిన వారు డా.మహేష్ కర్నూలు మెడికల్ కళాశాల 567 మార్కులు, డా.రవితేజ (ఎన్ఆర్ఐ) 559, డాక్టర్ సంజన (ఏఎంసి)544, డా. వరుణ్ (క్యాచర్) 532, డా.రాజేంద్ర (నారాయణ వైద్యకళాశాల) 522, డా.కిరీత్ (గుంటూరు వైద్య కళాశాల) 519, డా.భార్గవి (పిన్నమన్ ఎని) 450 మార్కులు సాధించారు. డా.మహేష్‌ను ప్రిన్సిపాల్ మరియు కార్డియాలజి ప్రొఫెసర్ ఇద్దరు అతన్ని అభినందించారు.

బుడగజంగాల కుల అభ్యర్థుల ఆన్‌లైన్ ప్రాసెస్ అవకాశం కల్పించాలి

నంద్యాల హాస్పటల్,ఏప్రిల్ 21,ప్రభాతవార్త: డియస్సీ నోటిఫికేషన్ నందు బేడ బుడగ జంగం కుల అభ్యర్థులు అన్‌లైన్ ప్రాసెస్ చేసుకోవడానికి అవకాశం లేదని వెంటనే కల్పించ వలసిందిగా బేడ బుడగజంగం అధ్యక్షులు సిరిశాలజంబులన్న, సుంకమ్మ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి బేడ బుడగ జంగం కమ్యూనిటిని ఎస్సీ జాబితాలో ఏ గ్రూపులో చేరుస్తూ రాష్ట్ర క్యాబినెట్‌లో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని, ఇప్పుడు జరుగుతున్న డియస్సీ నోటిఫికేషన్ నందు బుడగజంగం కులం ఏ రిజర్వేషన్ కింద ఆన్‌లైన్లో పొంద పరచలేదని దీంతో డియస్సీకి అప్లైచేసుకునే అవకాశం లేదని కావున వెంటనే కుల దృవీకరణను వెంటనే అన్‌లైన్‌లో చేర్చాలని లేక పోతే జిల్లాలో డియస్సీ క్వాలీఫైడ్ అయిన బుడగ జంగం అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారని, ప్రభుత్వం కల్పించిన ఎస్సీ వర్గీకరణకు న్యాయం జరగదని కావున వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి బుడగ జంగం కులాన్ని ఆన్‌లైన్లో పొందు పరిచి న్యాయం చేయాలని వారు కోరారు.

దళితుల సాంఘిక బహిష్కరణ తీవ్రంగా ఖండించాలి

నందికొట్కూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త: డిప్యూటి సి.ఎం.పవన్‌కళ్యాణ్ సొంత నియోజకవర్గమైన పిఠాపురంలోనిఇ మల్లం అనే గ్రామంలో దళితులను ఊరి నుండిఇ బహిష్కరించడం దారుణమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాలమహానాడు తెలిపారు.సోమవారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాలమహానాడు నాయకులు డా.వెంకటేష్ మాట్లాడుతు దేశానికి స్వాతంత్రం వచ్చి 78ఏళ్ళు అవుతున్న ఇంకా దళితులపై వివక్షత చూపుతు అవమానాలకు గురి చేస్తున్నారని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 అంటరాని తనం నిషేదం. ఈ నింభంధనలను అగ్రవర్ణాలవారు ఉల్లంఘిస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే మల్లం గ్రామములో జరిగిన సంఘటనకు భాధ్యులైన వారిపై కేసులు నమోదు చేయాలని లేనని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆంధోళనలు చేపడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయయకులు మధు, బండారుశ్రీను,పాలమర్రి నాగరాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి టి.ఏ.నాగయ్యను సస్పండ్ చేయాలి

నందికొట్కూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త: మండల పరిధిలోని వడ్డెమాన్ గ్రామంలో ఉపాధి కూలీల మస్టర్ వేయడంలో అవకతవకలు జరిగాయని కావున వంటనే టి.ఏ.నాగయ్యను సస్పెండ్ చేయాలని ఎం.పి.డి.ఓ. సుబ్రమణ్యం శర్మ, తహాసిల్దార్ బి.శ్రీనువాసులుకు వినతి పత్రం అందజేశారు. సోమవారం జరిఇగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వర్‌రావు మాట్లాడుతు వడ్డెమాను గ్రామంలో 500 మంది ఉపాధి కూలీలు ఆరు రోజులు పని చేయగా టి.ఏ.నాగయ్య నాలుగు రోజులు మాత్రమే మస్టర్ వేయడంతో ఆంధోళనకు గురైన కూలీలు వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఆశ్రయించారు. దీంతో వారు ధర్నా చేసి వినతి పత్రాలను అందజేశారు. కావున అధికారులు స్పందించి వెంటనే విచారణ చేసి టి.ఏ.పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంగర వెంకటేశ్వర్లు, లక్ష్మన్న, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

దేవాలయ ధ్వజస్తంభ నిర్మాణానికి విరాళం

నంద్యాల హాస్పటల్,ఏప్రిల్ 21,ప్రభాతవార్త: పట్టణంలోని హారిజనవాడ భీమవరం రోడ్డు పివినగర్ సమీపంలో గల శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నందు ఏర్పాటు చేస్తున్న నూతన ధ్వజస్తంభ కొరకు 38వ వార్డు వై.ఎస్.ఆర్.నగర్ టిడిపి ఇన్‌చార్జ్ తాటికొండ బుగ్గరాముడు రూ.10 వేల విరాళాన్ని అందజేశారు. మే నెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు ధ్వజస్తంభ కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహాకులు తెలిపారు.

రూ.2లక్షలతో బీటి రోడ్డు మరమ్మత్తులు

ఆస్పరి,ఏప్రిల్ 21,ప్రభాతవార్త: మండల పరిధిలోని చిగలి గ్రామానికి వెళ్ళే బీటి రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలుగా మారడంతో గ్రామ సర్పంచ్ జయమ్మ ఆధ్వర్యంలో ఎం.పి.టి.సి. రాధాకృష్ణ తార్ రోడ్‌కు రూ.2 లక్షలతో ప్యాచ్ వర్క్‌లు చేయించారు. చిగలి నుండి పనుల నిమిత్తం వేరే ఊరికి వెళ్ళాలంటే చాల ఇబ్బందికరంగా ఉండేదని ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని రోడ్డు మరమ్మతులు చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తాను సర్పంచ్ ఈ నెల 22,23,న తిప్పనతాత జాతర పురస్కారించుకొని రోడ్డుకు సొంత ఖర్చులతో ప్యాచ్ వర్క్ చేయించామని, అలాగే గ్రామంలో నీటి పంపును ఏర్పాటు చేసి ఇంటింటికి కొళాయి వేయించామని సర్పంచ్ తెలిపారు.

బండమీద వెంకటేశ్వర్లు 41వ వర్ధంతిని జయప్రదం చేయండి

ఆస్పరి,ఏప్రిల్ 21,ప్రభాతవార్త: ఈ నెల 23న కీ.శే.బండమీద వెంకటేశ్వర్లు 41వ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు మండలంలోని పేద ప్రజలే ఊపిరిగా స్వాసించి జీవిత మంతా పీడత ప్రజల విముక్తి కోసం పోరాటం చేయడం జరిగిందన్నారు.మండమీద వెంకటేశ్వర్లు ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్ళాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు హానుమంతు,చంద్రశేఖర్, పవన్, రామయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యూకేషన్ పోస్టులను రద్దు చెయ్యవద్దు

ఆలూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడి పోస్టులను రద్దు చేయడం సరైంది కాదని, పీడి పోస్టులు రద్దు చేయడం వలన క్రీడల్లో ప్రతిభ గల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని కావున రద్దు నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని కోరుతు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు వివిధ రకాల ఉద్యోగ అవకాశాలలోను క్రీడా కోటాలో ఉన్నటువంటి సీట్లు మరియు ఉద్యోగవకాశాలు కోల్పోవలసి వస్తుందని, కావున పీడి పోస్టుల రద్దును నిలిపి వేయాలని, సమస్యను ఉన్నతాధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలలో వినతి పత్రాలు ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈఈటి కవిరాజు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైన, ఉపాధ్యాక్షుడు బసవరాజు, లక్ష్మినారాయణ, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విపత్తు నష్టాన్ని తగ్గించడంపై అవగాహన శిక్షణ

పాములపాడు (రూరల్), ఏప్రిల్ 21, ప్రభాతవార్తః
ప్రకృతి విపత్తుల నష్టాన్ని తగ్గించడంపై విఆర్వోలకు, పంచాయితీ కార్యదర్శులకు ఈనెల 22 నుండి 24 వరకు పాములపాడు తహశీల్దార్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సుభద్రమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ 22వ తేది ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు విపత్తు నష్టాన్ని తగ్గించడంపై విఆర్వోలకు, పిఎస్‌లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి తప్పనిసరిగా విఆర్వోలు, పిఎస్‌లు హాజరుకావాలన్నారు. హాజరుకాని వారిపై చర్యల నిమిత్తం వారి పేర్లను కలెక్టర్ వారికి పంపనున్నట్లు తెలిపారు.

జిల్లాస్థాయి ఉషూ పోటీలు

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్తః
ఈనెల 23వ తేది బుధవారం ఉదయం 10 గంటలకు స్పోర్ట్స్ అథారిటి అవుట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి ఉషూ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని సబ్ జూనియర్ 7 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వరకు, జూనియర్ 15 సంవత్సరాల నుండి 17 సంవత్సరాల వరకు, సీనియర్స్ 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు బాల బాలికలకు, స్త్రీలు, పురుషులకు అధార్ కార్డుతో పాటు నేరుగా పాల్గొనాలని ఎంపికైన క్రీడాకారులు మే 5న విజయవాడలో జరిగే సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఉషూ పోటీలలో పాల్గొంటారని జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి శ్రీనివాసులు తెలిపారు.

భూసార పరీక్షలపై శిక్షణ

రుద్రవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : మండలంలో మండల వ్యవసాయాధికారిణి సుమతి ఆధ్వర్యంలో సోమవారం భూసారపరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుమతి మాట్లాడుతూ రుద్రవరం మండలంలోని 16రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ నిర్వహించామన్నారు. 2023-2026 సంవత్సరానికి సంబంధించి 1151 మట్టినమూనాలను సేకరిస్తామన్నారు. రుద్రవరం మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూసార పరీక్షలు చేయిండం వల్ల భూమిలోని పోషకవిలువలు ఎంత మోతాదులో ఉన్నది తెలుసుకుని అందుకు అనుగుణంగా ఎరువులు వాడుకున్నట్లయితే పెట్టుబడిభారం తగ్గుతుందని తెలిపారు. భూసార పరీక్షల ఫలితాలను అనుసరించి ఏ పంటలకు ఎంతమోతాదులో ఎరువులు వాడాలో వాటి గురించి వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయవిస్తరణాధికారి రాజు, రైతుసేవాకేంద్రాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సంచార చికిత్స వైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

-వైద్యాధికారి శివకుమార్

రుద్రవరం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : సంచార చికిత్స వైద్యసేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి శివకుమార్ కోరారు. సోమవవారం మండలంలోని ముత్తలూరు గ్రామంలోని గ్రామీణ ఆరోగ్యకేంద్రంలో గ్రామీణ సంచార చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు పలు వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందునలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుస్మితారాణి, ఎఎన్ఎం హేమలత, 104 సిబ్బంది, ఆశకార్యకర్తలు, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మీసమస్యలు పరిష్కరించే బాధ్యత నాది

- నంద్యాల ఎంపి కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించినన ఎంపి

నంద్యాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త ప్రతినిధి
తనకు ప్రజలు ఇచ్చిన పదవి, గౌరవం మీకోసమే ఉపయోగిస్తానని, నంద్యాల పార్లమెంటు పరిధిలోని వ్యక్తిగత, సామూహిక సమస్యలు పరిష్కారం చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోకసభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ డా.భైరెడ్డిశబరి అన్నారు. సోమవారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపి డా.భైరెడ్డిశబరి కార్యాలయంలో స్వయానా ఎంపి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, డెప్యుటేషన్లపై తాత్కాలిక నిషేధం ఉందని, ప్రభుత్వం అనుమతి వచ్చిన వెంటనే నాకు విన్నవించుకున్న వారికి న్యాయం చేస్తానని కొందరు ఉద్యోగులకు ఎంపి హామీ ఇచ్చారు. ఇటీవల ఆధునీకరణ పేరుతో నంద్యాల రైల్వేస్టేషన్ ముందు, ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న చిరువ్యాపారులు దుకాణాలు తొలగించడంతో సుమారు 60మంది వీధిపాలయ్యాయని న్యాయం చేయాలని ఎంపిని ఆశ్రయించారు. వెంటనే రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి ఆధునీకరణ పేరుతో కడుపుకొట్టవద్దని, బాధితులకు న్యాయం చేయాలని కోరగా తాత్కాలిక తోపుడుబండ్లు పెట్టుకుని చిరువ్యాపారం చేసుకునేలా పరిష్కారం చూపారు. లోకల్, నాన్‌లోకల్ సమస్యపై తరుచూ గొడవపడుతున్నామని, మాకు న్యాయం చేయాలని ఎంపి బైరెడ్డి శబరికి నంద్యాల హిజ్రాలు విన్నవించారు. ఈ నేపథ్యంలో తనను కలిసేందుకు వచ్చిన హిజ్రాలకు ఎంపి చీరెలు పంపిణీ చేశారు. నంద్యాల డిఎస్‌పి ద్వారా సమస్యకు పరిష్కారం చూపిస్తానని ఎంపి హామీ ఇచ్చారు. దివ్యాంగులు మూడు చక్రాల బ్యాటరీ సైకిళ్లు కావాలని అడుగగా అవసరమైన మూడుడ చక్రాల బ్యాటరీ సైకిళ్లు అందించేందుకు ఎంపి నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఎంపి కార్యాలయంలోనికి రాలేని రెండుకాళ్లు లేని నంద్యాల శ్రీదేవి అనే దివ్యాంగురాలువద్దకే ఎంపి వచ్చి యోగక్షేమాలు తెలుసుకుని రోబోటెక్ కాళ్లు అమర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు. పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు సాయంత్రంవరకు స్వీకరించి కొన్ని సమస్యలను ఫోన్ ద్వారా ఆయాశాఖల అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. కొన్ని సమస్యలకు దశలవారీగా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. సిపిఐ జిల్లా నాయకులు రైల్వేసమస్యగా వినతిపత్రం అందించారు. ఎస్సి వర్గీకరణ సాధించేందుకు కృషి చేసిన ఉమ్మడి ప్రభుత్వానికి ఎంఆర్‌పిఎస్ నాయ కులు కృతజ్ఞతగా ఎంపి కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు.

కొలతల ప్రకారం పనిచేయాలి ఏపివో

తుగ్గలి,ఏప్రిల్ 21,ప్రభాతవార్త: ఉపాధి హామీ పథకంలో కూలీలు కొలతల ప్రకారం పని చేసి ప్రభుత్వం నిర్ధేశించిన దినసరి కూలీలు పొందాలని ఏపివో వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామ పంచాయితీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను తనిఖీ చేసి సిబ్బందికి తగు సలహాలు,సూచనలు చేశారు. ఈ సంధర్భంగా ఏపివో మాట్లాడుతు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ వేసవి కాలంలో ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా ప్రతి కూలీకి చేతినిండా పని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఉపాధి పనులు పారదర్శకంగా చేయాలని సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఏ రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్, సీనియర్ మేటీ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

మైపర్‌లో ఘనంగా వరల్డ్ క్రియేటివిటి అండ్ ఇన్నోవేషన్ డే

కర్నూలు విద్య, ఏప్రిల్ 21, ప్రభాతవార్తః
కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాలలో సోమవారం వరల్డ్ క్రియేటివిటి అండ ఇన్నోవేషన్ డే సందర్భంగా జె కృష్ణయ్య అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ డీన్ త్రిబుల్ ఐటి డిఎం కర్నూలు వారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను క్రియేటివిటి ఎలా పెంపొందించుకోవాలి అవేర్నెస్ ప్రొగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్ అకాడమిక్ డీన్ డాక్టర్ రాజ్‌కుమార్, రఘువీర్ ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిలీ సర్టిఫికెట్లతో ల్యాబ్ టెక్నిషియన్ జాబులు పొందిన వారిపై సమగ్ర విచారణ చేయాలి

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్తః
2023 సంవత్సరంలో వెలువడిన స్టాఫ్ నర్సు, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నిషియన్ పోస్టులకు కొంత మంది అభ్యర్థులు నకిలీ కోవిడ్ సర్టిఫికెట్, నకిలీ మార్కులిస్టులతో జాబ్‌లు పొందారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీనివాసులు, రాజీవ్‌లు మాట్లాడుతూ 2023 అర్బన్ హెల్త్ సెంటర్‌లలో స్టాఫ్ నర్సు, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నిషియన్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తే అప్లయి చేసిన అభ్యర్థులు నకిలీ కోవిడ్ సర్టిఫికెట్, నకిలీ మార్కులిస్టులతో ఉద్యోగాలు పొందారని అనుమానం కలుగుతుందన్నారు. వీటిలో డిఎం అండ్ హెచ్ఓ అధికారుల నిర్లక్ష్యం కూడ కనబడుతుందన్నారు. అవకతవకలపై విచారణ చేసి నిజమైన లబ్దిదారులకు ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రంగనాథునికి తగ్గిన హుండీ ఆదాయం

తర్తూరు (జూపాడుబంగ్లా), ఏప్రిల్ ,21 ప్రభాతవార్త
జూపాడుబంగ్లా మండలం తర్తూరు శ్రీ రంగనాథ స్వామి బ్రహోత్సవాలు ముగిసిన అనంతరం సోమవారం దేవాదాయశాఖ సూపర్‌వైజర్ హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. హుండీ లెక్కింపులో రూ11,21,770 లు ఆదాయం వచ్చింది. గత యేడాది కంటే ఈ యేడు రూ.43,131 లు ఆదాయం తగ్గిందని ఇఓ సాయికుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మందడి నారాయణరెడ్డి, రమణారెడ్డి, దొరబాబురెడ్డి, దేవాదాయశాఖ సిబ్బంది, గ్రామనాయకులు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

: 200లీటర్ల బెల్లం ఊట, 10లీటర్ల నాటుసారా స్వాదీనం

ఆత్మకూరు,ఏప్రిల్21,ప్రభాతవార్త:
నాటుసారా స్థావరాలపై నిరంతరం దాడులు చేస్తుంటామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తెలియజేశారు. సోమవారం మండల పరిధిలోని కొట్టాలచెరువు గ్రామ సమీపంలో నాటుసారా స్థావరాలపై దాడులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొట్టాలచెరువు గ్రామ ఉత్తర దిశగల అటవీ ప్రాంతం నందు 200లీటర్ల బెల్లం ఊట, 10లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసుకున్నామన్నారు. నేనావత్ ఈశ్వరిబాయి, రమావత్ తులసిబాయి పై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైన సారా తయారు చేసిన, రవాణ చేసిన, అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం కొరకు టోల్ ఫ్రీనెంబరు 14405, 9440902585, 9177299067, 8328307774 సమాచారం ఇవ్వాలన్నారు.

గోమాతకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలు

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 21, ప్రభాతవార్త
ఆవు అమ్మవంటి.. అనే సామెత గోమాత గొప్పతనాన్ని తెలియజేస్తుంది. అలాంటి దేవుని ఆవు మృతి చెందడాన్ని తట్టుకోలేక కన్నీటి పర్యంతమైన గ్రామస్థులు గోమాతకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించిన ఘటన మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. జూపాడుబంగ్లాలో దేవుని పేరున ఓ ఆవును గ్రామంలో వదిలారు. ఆ గోవు తనకు ఇష్టమైన వారి ఇంటి ముందు నిలబడితే ఇంటి యజమానులు చాటలో బియ్యం,జొన్నలు ఆహారంగా పెట్టేవారు. పదేళ్లుగా తెల్లవారక ముందే తమ ఇండ్లముగింట గోమాతగా ఉంటున్న ఆవు అనారోగ్యం బారిన పడి మరణించింది. తమ ఇండ్ల ముందు తిరుగుతూ పిల్లలా పెరిగిన గోమాత మృతిచెందడంతో పలువురు గోవుపై పడి రోదించడం చూపరులను కలిచివేసింది. అనంతరం ఆవు కళేబరాన్ని నీళ్లతో స్నానం చేయించి, తెల్లని వస్త్రాన్ని కప్పి..పసుపు,కుంకుమ చల్లి..ట్రాక్టర్‌లో మేళతాళాలతో తీసుకెళ్లి కెసి కెనాల్ పరంబోకు స్థలంలో ఖననం చేశారు.

వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా వెంకటేశ్వరరెడ్డి ఎన్నిక

- అభినందనలు తెలిపిన మండల వైసిపి నాయకులు

పెద్దకడుబూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త : వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పెద్దకడుబూరు మండల పరిధిలో దొడ్డిమేకల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,వైసిపి నాయకులు వెంకటేశ్వరరెడ్డి ఎన్నికయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వైసిపి పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం విడుదల చేసింది. పంచాయతీరాజ్ విభాగానికి రాష్ట్ర కార్యదర్శిగా తనను ఎన్నుకున్నందుకు మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్

ప్రకృతి వ్యవసాయ సమన్వయ సమావేశం

బనగానపల్లె, ఏప్రిల్21, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని పొదుపు భవనంలో ప్రకృతి వ్యవసాయ సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. రైతు సాధికార సంస్థ(ఆర్‌వైఎస్‌ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో వ్యవసాయశాఖ, అనుంబంధ శాఖలు, వెలుగు సిబ్బంది, మహిళ సమాఖ్యలు, ఎఫ్‌పీవోలు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిలా్ల వ్యవసాయాధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలంటే అన్ని శాఖల సమన్వయం అత్యంత అవసరమని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తుల కోసం గ్రామస్థాయిలో పెరటి తోటలు, ఏపీఎం ఏ-గ్రేడ్ మోడల్స్‌ను అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. అలాగే నంద్యాల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్ పంటల వైవిధ్యం, ఈ పంట మరియు సోషల్ ఆడిట్ ప్రాధాన్యతను వివరించారు. సెర్ప్ ఏపీఎం శ్రీనివాసులు, వెలుగు సంస్థ సిబ్బంది ఖరీఫ్ ప్రణాళిక విజయవంతంగా అమలు చేయల్సిన అవరసం ఉందని తెలిపారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరేంద్రారెడ్డి, కేవీకే శాస్త్రవేత్త బాలరాజు, మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్, దశలు, అవసరం, ప్రాముఖ్యతలను స్పష్టంగా వివరించారు. 365రోజులు భూమిని కప్పపెట్టే పంటల ప్రాముఖ్యతతోపాటు పర్యావరణ ఆరోగ్య పరిరక్షణ అంశాలను వారు వివరించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రధాన పంటలో రసాయనిక మందుల వినియోగం తగ్గుతుందన్నారు. అలాగే ప్రధాన పంటలో కలుపు తగ్గుతుందని తెలిపారు. పంటలో చీడపీడలు, తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం పెరుగుతూ ప్రధాన పంటలో దిగుబడులు పెరుగుతాయన్నారు. పంట వాతావరణం, వైపరీతా్యలకు తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందన్నారు. పీఎండీఎస్ కిట్లను జిల్లా వ్యవసాయాధికారి రైతులకు పంపిణీ చేశారు. ఎన్‌ఎఫ్‌ఏ రవీంద్రాచారి విత్తన గుళికల తయారీ వాటి ప్రయోజనాలు అలాగే యుఆర్‌వీఐ యాప్‌లో ఈ క్రాప్‌లో రైతుల నమోదు మార్కెటింగ్ సర్టిఫికేషన్ విలువ జోడింపు మరియు రెస్టబిలిటీ అంశాలను ఆయన వివరించారు. ఎన్‌ఎఫ్‌ఏ రామకృష్ణ మాట్లాడుతూ కేఏపీ అమలులో ఎంఎస్‌టీబీ, వీవోటీబీ, సీసీ, వీవోఏ, వీఏఏ, వీచ్‌ఏల పాత్రను విశదీకరించారు. మాస్టర్ ట్రైనర్లు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చివరగా పీఎండీఎస్ విత్తన గుళికల తయారీ పై ప్రాక్టికల్ డెమో ఇచ్చారు. రైతులు వీటిని స్వయంగా తయారుచేసి వాడుకునే విధానాన్ని ఆయన తెలియజేశారు. కార్యక్రమ ముంగిపులో ప్రకృతి పద్ధతిలో ఉత్పత్తిచేసిన పంటలతో తయారుచేసిన భోజనం ఏర్పాటు చేయడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, డీఆర్‌డీఏ వెలుగు, వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, డివిజన్‌స్థాయి అధికారులు, మండలస్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు, మండల సమాఖ్య లీడర్లు, గ్రామ సమాఖ్య లీడర్లు, వీవోఏఎస్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్లలో పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ

- విధుల్లో బాధ్యతారహితంగా ఉన్న అధికారులపై మంత్రి ఆగ్రహం

కోవెలకుంట్ల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త కోవెలకుంట్ల పట్టణంలో సోమవారం పలుప్రభుత్వ కార్యాలయాలను రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి.జనార్దన రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కోవెలకుంట్ల లోని 5వ సచివాలయం, హెల్త్‌క్లీనిక్ సెంటర్, డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ విధుల్లో బాధ్యతారాహిత్యంగా ఉన్న అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విధులకు హాజరవుతున్న అధికారుల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రతి ఉద్యోగి విధులు నిర్వహణలో బాధ్యతతో మెలగాలని, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి జవాబుదారీగా నిలవాలని ఆయా అధికారులకు మంత్రి సూచించారు. కోవెలకుంట్ల-2హెల్త్‌క్లీనిక్ సెంటరును పరిశీలించిన సందర్భంగా అక్కడ అపరిశుభ్రతపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం స్వచ్ఛాంధ్ర వంటి కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నప్పటికీ. . .ప్రభుత్వ సిబ్బందిలో మార్పు రావడం లేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రోగులకు స్థానికంగా అందిస్తున్న సేవలపై సిబ్బందిని అడిగి మంత్రి వివరాలు తెలుసుకున్నారు. డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయాన్ని పరిశీలించి కార్యాలయంలో శిక్షణ తీసుకుంటున్న మహిళలతో మాట్లాడారు. కట్టుమిషన్లు ఉన్నప్పటికి చైర్లు లేకపోవడంతో కుట్టుమిషన్ నేర్చుకోలేక పోతున్నామని మహిళలు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ అంశంపై సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని సూచించారు. అలాగే త్వరలో చైర్లు ఏర్పాటుచేస్తామని మంత్రికి డిఆర్‌డిఏ అధికారులు తెలియజేశారు. కోవెలకుంట్ల5 సచివాలయం పరిశీలన సందర్భంగా మండలంలో భూసర్వే జరుగుతున్న తీరుపై స్థానిక ఎంఆర్‌ఓ పవన్‌కుమార్‌రెడ్డి ద్వారా వివరాలు తెలుసుకున్నారు. సకాలంలో భూసర్వే పూర్తిచేసి ప్రజలు, రైతుల రెవెన్యూ సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఎంఆర్‌ఓను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వరప్రసాద్, ఎపిఎం చంద్రశేఖర్, సిసిలు గోపాలక్రిష్ణ, రవికుమార్, వెంకటస్వామి, నరసయ్య, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిని దారుణంగా.. హింసించిన కొడుకు

: సహనం కోల్పోయిన తల్లి కర్రతో దాడి-కొడుకు మృతి

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 21, ప్రభాతవార్త సహనం కోల్పోయినప్పుడు పర్యవసానం ఎంత భయానకంగా మారుతుందో జూపాడుబంగ్లా మండలంలోని తరిగోపుల గ్రామంలో చోటుచేసుకున్న తాజా ఘటన స్పష్టంగా దర్శనమిస్తుంది. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. తరిగోపుల గ్రామానికి చెందిన గొల్ల గొవిందమ్మ కొడుకు సుధాకర్,కోడలు సుమిత్రల వద్ద ఉంటుంది. సుదాకర్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ మద్యానికి బానిసై యాడు. దీంతో ప్రతి రోజు మద్యం కొనుగోలు కోసం డబ్బులు ఇవ్వాలని తల్లిని,భార్యలను దారుణంగా హింస్తూ వుండేవాడు. డబ్బులు ఇవ్వకపోతే వారి ఇద్దరిపై సుధాకర్ దాడి చేసి చిత్రహింసలకు గురి చేసేవాడు. ఆదివారం మద్యానికి డబ్బులు ఇవ్వలేదని తల్లి,భార్యలను సుదాకర్ అత్యంత దారుణంగా హింసిచడంతో సహనం కోల్పోయిన తల్లి,కోడలు కలిసి కర్రతో దాడి చేశారు. ఈ దాడిలో సుదాకర్ కాళ్లకు ,చేతులకు బలమైన గాయాలు కావడంతో ఆదివారం రాత్రి మృతిచెందాడు. ఈ సంఘటన తెలుసుకున్న సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ లక్ష్మినారాయణలు సంఘటనా స్థలం వద్దకు చేరుకుని,ఘటన జరిగిన తీరుపై విచారణ చేపట్టారు. అనంతరం శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విఆర్‌ఓ చంద్రశేఖర్ నాయుడు ఫిర్యాదు మేరకు మృతుని తల్లి గోవిందమ్మ, భార్య సుమిత్రలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పెండ్లికార్డులు పంచడానికి వెళ్లి తిరిగిరాని లోకాలకు..

– రోడ్డు ప్రమాదంలో యువకుడు నాగేంద్ర మృతి...
– సంతోషం నింపాల్సిన కుటుంబంలో విషాదం..

పాములపాడు (రూరల్), ఏప్రిల్ 21, ప్రభాతవార్తః పెళ్లి చేసుకొని సంతోషంగా కొత్త జీవితాన్ని ప్రారంభించాలనుకొని యువకుడు ఎంతో ఆశతో ఈనెల 30వ తేదిన తన పెళ్లికి రావాలని బంధువులకు పెండ్లి కార్డులు పంచి సొంత గ్రామమైన ఆత్మకూరుకు తిరిగి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో నాగేంద్ర (23) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈవిషయం కుటుంబంలో విషాదం నింపింది. వివరాల మేరకు ఆత్మకూరు పట్టణం ఏకలవ్య నగర్‌కు చెందిన ఈసారి కాంతరావు, ఈసారి నాగసుబ్బమ్మలకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. పెద్ద కుమారునికి పెండ్లి కాగ చిన్న కుమారుడు నాగేంద్రకు ఈమధ్యనే మహానంది మండలంలోని ఓ గ్రామంలో పెళ్లి కుదిరింది. ఈనెల 30న పెండ్లి జరగాల్సి ఉంది. నాగేంద్ర తన పెండ్లికార్డులు కర్నూలు, నందికోట్కూరు తదితర గ్రామాలకు బంధువులకు పెండ్లికార్డులు ఇచ్చి తిరిగి ఆత్మకూరుకు మోటార్‌సైకిల్ వస్తున్న క్రమంలో సోమవారం మధ్యాహ్నం పాములపాడు మండలం కంబాలపల్లె గ్రామ సమీపంలో ఎన్‌హెచ్-340సి జాతీయ రహదారిపై బోలెరో వాహనం ఢీకొనడంతో నాగేంద్ర అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని బోరున విలపించారు. వారి రోధనలు మిన్నంటాయి. పాములపాడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించారు. ఈఘటనపై పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

టిడిపి నేత సురేంద్రమృతి పార్టీకి తీరని లోటు

– టిడిపి జిల్లా అధ్యక్షక్షులు పి.తిక్కారెడ్డి, టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్

ఆలూరు రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి సురేంద్రనాయుడు హఠాన్మరణం టిడిపికి తీరని లోటని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణలు అన్నారు. గుండెపోటుతో మృతిచెందిన సురేంద్ర మృతదేహానికి పార్టీ కండువా కప్పి నివాళులర్పించి అంతిమవీడ్కోలు పలికారు. అలాగే కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం పనిఇచేసిన సురేంద్ర కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌ల దృష్టికి తీసుకువెళ్లి ఆర్థికసాయం అందేలా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పి టిసిలు మీనాక్షినాయుడు, రామ్‌బీంనాయుడు, టిడిపిఇ నాయకులు రామ్‌నాథ్‌యాదవ్, ప్రసాదరెడ్డి, నారాయణరెడ్డి అశోక్, నరసప్ప, రాము, జగన్, ముద్దు, రంగ, కొమ్మురామాంజినేయులు, జనసేన నాయకులు రంజిత్, ఛత్రపతి, తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు లీడర్ మోసాలపై ప్రతిఘటించిన సభ్యులు

- చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రగతి బ్యాంకు ఎదుట నిరనసనకు దిగిన బాదితులు
- ఫిర్యాదు చేసి రెండు వారాలైనా .. ఫిర్యాదు కాపీ ఇవ్వని కోడుమూరు పోలీసులు
- బ్యాంకు మేనేజర్ హామితో ఆందోళన విరమణ
- న్యాయం కోసం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు ఫిర్యాదు చేస్తాం

కోడుమూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త ః పొదుపు లక్ష్మీ గ్రూపులల్లో చేరితే తమ బతుకులు మార్చుకోవచ్చనే ఆశతో చేరుతున్న సభ్యులకు ఇటీవల కాలంలో గ్రూపులల్లో ఉన్న లీడర్లు,బుక్‌కీపర్లు,బ్యాంకు ఫీల్డు ఆఫీసర్ల మాయా జాలంతో మోసపోతున్నదంతో వారి ఆశలు అడియాశలుగా మారుతున్నాయనే సంఘటనలు తెరపైకి వస్తున్నాయి. ఇలాంటి సంఘటన కోడుమూరు పట్టణంలో ఉన్న ఆంధ్రప్రగతి బ్యాంకు పరిధిలో ఉన్న దేవనకొండ మండలం బండగట్టు గ్రామానికి చెందిన వికాలాంగుల గ్రూపైన గాంధీ గ్రూపు కింద ఉన్న ఐదు మంది సభ్యులల్లో ఒకరైన వికలాంగుడు బంకు చంద్రన్న అనే గ్రూపు లీడర్ చేతిలో దాదాపు 5 లక్షల రూపాయలు మోస పోయిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల్లోకి వెలితే .. వీరి గ్రూపును 2015న ప్రారంభించారు. ఈ గాంధీ గ్రూపులో మొదటి లీడర్‌గా బంకు కురువ చంద్రన్న,రెండవ లీడర్‌గా వీరేష్,సి.రాఘవేంద్ర, కె.శ్రీనివాసులు,కె.లక్ష్మీలు ఉన్నారు. వీరంతా గత మూడేళ్లుగా బ్యాంకు నుంచి రుణాలు తీసుకుంటూ తిరిగి రుణం పొందుతూ వస్తున్నారు. ఆ తరువాత 12.7.2022న గ్రూపు సభ్యుల పనితనాన్ని పరిశీలించి అప్పటి బ్యాంకు మేనేజర్ 4 లక్షల రూపాయలను ఆర్థిక సహాయంను అందించింది. ఆ డబ్బును తీసుకున్న గ్రూపు సభ్యులు 22 నెలల్లో పూర్తి చేసేందుకు ప్రతి నెల 1500 వందల రూపాయలతో పాటు పొదపుకు వంద రూపాయల ప్రకారం గ్రూపులోని మొదటి లీడర్ బంకు చంద్రన్న ద్వారా బాంకు పంపుతున్నారు. అయితే ఈ మొత్తాన్ని ప్రతి నెల గ్రూపు సభ్యుల ద్వారా తీసుకున్న డబ్బును బ్యాంకులో జమ చేయకుండా స్వంతానికి వినియోగించున్నట్లు ఆలస్యంగా విషయం బయటపడింది. గ్రూపు సభ్యులు తీసుకున్న రుణంను తిరిగి చెల్లించలేదని ప్రస్తుత బ్యాంకు మేనేజర్ 2025 మార్చి నెలల్లో పొదుపు సభ్యులకు నోటీసు ఇవ్వడంతో అసలు విషయం వెలుగులోకి రావడంతో సభ్యులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై ఈ నెల 11వ తేదిన ఆ సభ్యుల బృందం అంతా స్థానిక బాంకు అధికారులను కలువడంతో అక్కడ వారు మోస పోయిన విషయం వెలుగులోకి రావడంతో అదే రోజున బాదితులు వీరేష్,రాఘవేంద్ర, లక్ష్మీదేవి, శ్రీనివాసులు కలిసి కోడుమూరు సి.ఐ తబ్రేజ్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు వ్రాత పూర్వకంగా మోస పోయిన విషయాన్ని రాసి పోలీసులకు ఫిర్యాదు చేసి రెండు వారాలైనా ఇంత వరకు ఎఫ్‌ఐఆర్ కాపీని తమకు ఇవ్వలేదని బాదితులు ఆరోపిస్తున్నారు. ఆ తరువాత నుంచి నేటి వరకు కూడా సభ్యులను మోసగించిన బంకు చంద్రన్నను పోలీసులు అదుపులోకి తీసుకోలేక పోవడం గమనార్హం. అంతే గాక ఈ కేసు తమ పరిధిల్లోకి రాదని కుంటి సాకులు చేప్పుతూ దాట వేయడం ఎంతవరకు సమంజసమని బాదితులు పోలీసుల చర్యలపై పెదవిరుస్తున్నారు.

న్యాయం చేయాలని బ్యాంకు ఎదుట నిరసనకు దిగిన బాదితులు ః తమను మోసం చేసిన మొదటి లీడర్ విషయాన్ని ముందుగానే తమకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ఆగ్రహిస్తూ సోమవారం ఈ మోసంపై బ్యాంకు అధికారులకు వాటాలున్నాయని ఆరోపిస్తూ బాదితులు బ్యాంకు ఎదుట న్యాయం చేయాలని కోరూతూ ప్లకార్డులతో ఆందోళనకు దిగారు. వీరు చేస్తున్న న్యాయమైన పోరాటానికి స్థానిక సిపిఐ పార్టీ మద్దత్తు ఇస్తూ వారి సమస్యను పరిష్కరించే వరకు విస్రమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దాదాపు గంట సేపు నిర్వహించిన ఆందోళనను విరమింఎ జేసేందుకు బ్యాంకు మేనేజర్ సుదర్శన్ బాదితులతో చర్చించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి న్యాయం చేస్తానని హామివ్వడంతో ఆందోళనను విరమించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు హమాలి రాజు,మద్దూరు రాముడు తదితరులు పాల్గొన్నారు.

మోసగాడి చేతిలో మోస పోయిన విషయాన్ని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం ః తమకు అండగా ఉంటాడని నమ్మించి మోసగించిన మోసగాడి గురించి తాము జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని గాంధీ గ్రూపు సభ్యులు తెలిపారు. మోసపోయిన బంకు చంద్రన్నపై చర్యలు తీసుకోవాలని తాము కోడుమూరులో ఫిర్యాదు చేసి రెండు వారాలైనా ఎలాంటి పురోగతి లేదని, ఈ విషయంపై కూడా తాము జిల్లా ఎస్పీకి వివరిస్తామని తెలియజేశారు.

పునరావృతం అవుతున్న సమస్యలపై నిశిత పరిశీలన అవసరం

– నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు

కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్తః ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదిక కార్యక్రమానికి వస్తున్న ఫిర్యాదుల్లో పునరావృతం అవుతున్న సమస్యలపై అధికారుల నిశిత పరిశీలన అవసరమని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వచ్చిన సమస్యలను పరిశీలించి చట్ట పరిధిలో పరిష్కరిస్తామని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారవేదికలో వచ్చిన కొన్ని అర్జీలు వినాయక ఘాట్ మున్సిపల్ కాంప్లెక్స్ నందు తాగునీటి కొళాయి కనెక్షన్ ఇవ్వాలని దుకాణాదారులు భాస్కర్, షేక్షా, వెంకటేశ్వర్లు విన్నవించారు. లక్ష్మీనగర్ నందు తాగునీటి ప్రధాన పైపులైన్ లేక పక్కవీధిలో నుండి పైపుల ద్వారా తాగునీరును తీసుకుంటున్నామని అవి కలుషితం అవుతున్నాయని తమ సమస్యను పరిష్కరించాలని స్థానికులు మెడికల్ శ్రీకాంత్, లక్ష్మన్న, సుమతి తదితరులు కోరారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు,ప్రజారోగ్య అధికారి డా.కె విశ్వేశ్వర్‌రెడ్డి, సిటిప్లానర్ ప్రదీప్‌కుమార్, ఆర్వో జునైద్, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్వో వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతుంది

– ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి

ఆలూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త: రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తు రెడ్‌బుక్ పాలన కొనసాగిస్తున్నారని ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్.వి.మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆలూరు ప్రభుత్వ వసతి గృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న ఇంత వరకు ఏ పథకాలు అమలు చేయడంలేదని, రానున్న స్తానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పుతారన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు జగనన్న ఆశయాలకు కృషి చేయాలన్నారు. అనంతరం స్టేట్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముల్లా ఇమ్రాన్, జిల్లా మమిళా అధ్యక్షురాలు శశికళ తెర్నెకల్ సురేంధర్‌రెడ్డి, తమ నాయకులకు శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు హోబ్బటం పాలరెడ్డి, శేషగిరి, అనుమన్న, ఎల్లార్థి అశోక్‌రెడ్డి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

తప్పు ఒకరిది ? శిక్ష మరొకరికి..!?

: బాధితుని ఇష్టానుసారంగాసా చితగ్గొట్టిన పోలీసులు
: తప్పు ఒకరిది....శిక్ష మరొకరికి.. ? వేసిన పోలీసులు

నంద్యాల, ఏప్రిల్ 21, ప్రభాతవార్త ప్రతినిధి నంద్యాల జిల్లా సంజామల మండలం నోస్సం గ్రామంలో చోటుచేసుకుంది పూర్తి వివరాలు.. ప్రొద్దుటూరు డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సు కర్నూల్ నుండి ప్రొద్దుటూరు కు వెళుతున్న మార్గమధ్యలో నోస్సం గ్రామంలో అప్పటికే తప్పతాగి మద్యం మత్తులో బస్సును ఆపిన యువకుడు భరత్. బస్సును ఆపడం తో కండక్టర్ శాంతకుమారి కి భారత్ ల మధ్య మాటకు మాట పెరిగి ఘర్షణకు దారితీసింది.కోపోద్రికులైనా కండక్టర్ శాంత కుమారి సంజామల పోలీసులకు సమాచారం అందించారు కండక్టర్ పోలీసులకు చెప్పడంతో భయపడిన భరత్ గొడవను సర్దుబాటు చేయాలని అక్కడే ఉన్న అల్లూరు రమేష్ బాబును కోరారు. కండక్టర్ శాంతకుమారి యువకుడు భరత్ ల మధ్య జరిగిన వాగ్వాదాన్ని సర్దుబాటు చేసి బస్సును పంపించేసిన రమేష్ బాబు మధ్యాహ్నం వాగ్వాదం ముగిసిన తరువాత రాత్రి 7:30 గంటల సమయంలో సంజామల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ నాగన్న మరో ఇద్దరు కానిస్టేబుల్ నోస్సం గ్రామం చేరుకొని జరిగిన విషయం తెలుసుకోకుండా గొడవ చేసిన భరత్ ను వదిలిపెట్టి గొడవను సర్దుబాటు చేసిన రమేష్ బాబును అదుపులోకి తీసుకున్న పోలీసులు.గ్రామం లో అల్లూరి రమేష్ బాబును పోలిష్ జీపు లో ఎక్కించుకొని పుచకాయలపల్లె గ్రామం వద్ద పోలీస్ జీప్ ఆఫీ రమేష్ బాబును పొలంలోకి లాకెళ్లి కట్టెలతో. కాలుతో. చేతులతో. విచక్షణ రహితంగా హెడ్ కానిస్టేబుల్ నాగన్న దాడి చేసినట్లు ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు రమేష్ బాబు.పోలీసుల దెబ్బలకు స్పృహతప్పి కోల్పోయిన రమేష్ బాబు తేరుకొని తన దగ్గర ఉన్న సెల్ ఫోన్ తో జరిగిన విషయం బంధువులకు తెలిపాడు ఆయన కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకొని గాయాలతో ఉన్న రమేష్ బాబును హుటాహుటిన కడప జిల్లా జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం బాధితుడు రమేష్ బాబు జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు జరిగిన విషయం తెలుసుకోకుండా తనను అన్యాయంగా కొట్టిన హెడ్ కానిస్టేబుల్ నాగన్న పై చర్యలు తీసుకోవాలని రమేష్ బాబు ఆయన కుటుంబ సభ్యులు కోరుతున్నారు

నందికొట్కూరు సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన జడ్జి

నందికొట్కూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త: పట్టణంలోని సబ్‌జైల్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా జడ్జి జైలు ప్రిజన్ లీగల్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను తనిఖీ చేసి జైలు ఖైదీలకు ప్రిజన్ లగల్ ఎయిడ్ క్లినిక్ గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకెట్, ఒక పారాలీగల్ వాలెంటీర్ ఉంటారని,వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనా శిక్షను పూర్తి చేయాలని తెలిపారు. ఎవరికైనా న్యాయ వాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని జడ్జి తెలిపారు. 70 ఏళ్ళు పైబడిన ఖైదీలకు ఆనారోగ్యంతో భాధపడేవారిఇకి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని,త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని జడ్జి తెలిపారు. ఖైదీలకు ఇచ్చే ఆహారాన్ని, రేషన్‌ను, ఖైదీల ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైదీలు తప్పని సరిగా కోర్టు వాయిదాలకు హాజరు కావాలన్నారు.ఏమైన సమస్యలు జిల్లా న్యాయ సేవాఅధికార సంస్థ వారిని సంప్రదించవచ్చునని జడ్జి తెలిపారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100కు సమాచారం తెలియజేయ వచ్చునని తెలిపారు కొందరు ఖైదీలు బెయిల్ మంజూరు అయిన జామీన్ దారులు లేక జైలులోనే ఉన్నామని జడ్జికి తెలుపగా వారి కేసులను విచారించి బైలు మంజూరను కొరకు తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు.న్యాయవాదులు వి.అరుణ్‌కుమార్, నాగమద్దిలేటి, జైలు సూపరిన్‌డెంట్ ఎస్‌కెహెచ్‌డి రఫి, పాల్గొన్నారు.

కృష్ణపురం గ్రామంలో..

ఓ స్థలం వివాదంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ
ఒకరి పరిస్థితి విషమయం
కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
క్షతగాత్రులను పరామర్శించిన మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి

ఆత్మకూరు ఏప్రిల్ 21,ప్రభాతవార్త: మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఓ స్థలం వివాదంలో ఘర్షణ పడ్డారు ఈ ఘర్షణలో అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు సోమవారం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఇరు వర్గాల ఘర్షణ పడ్డ విషయాన్ని తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి క్షతగాత్రులను పరామర్శించారు ఇరు వర్గాల వారికి మ